## కారు చీకటిలో....




నీరజ వక వకా నడుస్తోంది. చేతిలో పెద్ద బ్యాటరీ లైటు ఆమెకు దోవ చూపుతోంది. ఆ ప్రాంతం నుంచి బస్‌స్టాండ్ చేరుకోవాలంటే ఆ దారి వెంబడి నడవాల్సిందే. ఓ వైపు మామిడితోటలు, తోటలకి పైగా కొండలు, మరోవైపు రెండడుగుల దిగువ ప్రాంతం, తుప్పలు, పిచ్చిమొక్కలు. ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం వద్దన్నా వినలేదు నీరజ. చదువు పూర్తవగానే ఏదో చిన్న ఉద్యోగం అయినా దొరకడం తన అదృష్టం అంటుంది.

ఈ మధ్య ఫ్లూజ్వరం వచ్చిన కారణంగా రెండు మూడు రోజులు ఆఫీసు పని కాస్త మందకొడిగా చేయడం వలన ఈ రోజు పై ఆఫీసర్ ఆమె చేత దగ్గరుండి మరీ పెండింగ్ వర్క్ పూర్తి చేయించుకున్నాడు. చీకటి పడుతుండగా గాభరాపడి "మిగిలిన వర్క్ రేపు పూర్తిచేస్తాను సార్" అంటే "రేపు సన్‌డే అని మరచిపోయావా?" అని గదమాయించేసరికి బిక్క చచ్చిపోయింది నీరజ. 'ఆ డేగకళ్ల' అటెండరు గాడూ, ఈ ఆఫీసరు గాడూ ఏదైనా ప్లాను వేసుకోలేదు కదా!

వర్కంతా పూర్తి చేసేసరికి పుడమి తల్లిని చీకటి తన ఒడిలోకి లాక్కుంది. రోజూ టార్చిలైటు తెచ్చుకుంటున్నా ఏనాడూ దాని అవసరం రాలేదు నీరజకు. అలవాటైన దారే అయినా ఈ చీకటి, కీచురాళ్ల రొద. దూరంగా కొండల మీద నుంచి నక్కల అరుపులు... కొత్తగా భయం భయంగా ఉంది. వీధిలైట్లు ఎక్కడో ఒకటీ అరా. ఈ పరిస్థితి ఇదే మొదటి సారి నీరజకు.

నడుస్తున్న నీరజకు వెనగ్గా అడుగుల చప్పుడు స్పష్టంగా వినపడింది. ఒక్క నిముషం గుండె గతుక్కుమంది. మరు నిముషం గుండె చిక్కబట్టుకుని నడక వేగం పెంచింది. చుట్టూ చీకటి తనని కబళించబోతున్న మృత్యువులా ఉంది. వెనక కిర్రు కిర్రు మన్న జోళ్ల చప్పుడు తాము కూడా వేగం పెంచమని చెపుతున్నాయ్.

ఆ నిశ్శబ్ద నిశీధిలో విధి వికటాట్టహాసం చేస్తున్నట్లనిపించింది. నీరజ నడక ఇంచుమించు పరుగులా ఉంది. ఒంట్లో రక్తం ఆవిరైపోతున్నట్లనిపిస్తోంది.

చీకటి.. ఒంటరి ఆడది.. ఇక్కడ తననెవరు ఏం చేసినా రక్షించే నాథుడే ఉండడు. రేపు ప్రొద్దుట పేపర్లో పడుతుంది కాబోలు... ఛీ.. రేపే ఎలా పడుతుంది ఎలా? ఎలా? తనను తాను రక్షించుకోవడ మెలా? అంధకారంలో ఆశాగీపంలా తన టార్చిలైటు గుర్తొచ్చింది. "దీన్ని వెనక్కి తిప్పి ఒక్కటిచ్చానంటే సరి" అనుకుంది మనసులో. అడుగుల శబ్దం మరీ దగ్గరవుతున్నట్లుగా ఉంది. తలతిప్పి వెనక్కి చూడటానికి కూడా సహకరించడం లేదు. తనూ వీలయినంత వేగంగా నడుస్తోంది. హమ్మయ్య!! లైట్ల వెలుతురు కనబడుతోంది. ఇంకాసేపట్లో బయటి ప్రపంచంలో పడతాను అనుకుని మరింత ఉత్సాహం తెచ్చుకుని ఇంచుమించు పరుగులా నడిచి నిమిషాల్లో బస్‌స్టాండ్ చేరుకున్న నీరజ. అప్పుడే వెలుతుర్లోకి అడుగు పెట్టబోతున్న ఆకారాన్ని చూచి నిర్ఘాంతపోయింది. నీరజ వైపు నిరసనగా చూచి విసవిసా నడుచుకుంటూ దాటి వెళ్లిపోయిందామె. 'బస్‌స్టాండ్ ఎదురుగా ఉన్న ఇంట్లోని అమ్మాయి. నేను రోజూ చూచే మొహమే! ఎప్పుడూ మేడమీద బాల్కనీలో పుస్తకాలు చదువుతూ కన్పడుతుంది. పాపం! తోడు కోసం... తనతోపాటు నడవడానికి కాబోలు! పోనీ పిలవొచ్చుగా' అనుకుంది. ఆమె మూగపిల్ల అని తెలియని నీరజ.

ఆమె వేసుకున్నవి షోలాపూర్ చెప్పు లేవని చూచి కిసుక్కున నవ్వినట్లనిపించింది.




మహిళలకు లభిస్తున్న ఒక ప్రత్యేక కానుక!

9 బిందిలు ఉచితము!

ప్రతి 250 గ్రాం. 7 స్టార్ సేమియా ప్యాక్ కొన్నప్పుడు!




9 ముచ్చటైన బిందీలు ఏ ఖర్చూ లేకుండా లభిస్తాయి ప్రతి 7-స్టార్ సేమియా ప్యాక్ కొన్నప్పుడు! అందుకే నేడే ఒక ప్యాక్‌ను కొనండి. మీ కుటుంబంలో ఎవరెవరికి ఇష్టమైన వంట వారికి వండి విందుచేయండి. పాయసం, ఉప్మా, ఇడ్లీ, వడ, పలావు.... ఇంతేగాకుండ ఇంకా ఎన్నెన్నో 7-స్టార్ సేమియాతో వండేందుకు సాధ్యమయ్యేవే.

త్వరపడండి! ఈ అవకాశము స్టాకున్నంతవరకే. ఎన్నిక అయిన పట్టణాలలో మాత్రమే లభిస్తుంది. 7-స్టార్ సేమియా ఈ సదుపాయము లేకుండగూడ లభిస్తున్నది.

7 స్టార్ సేమియా

CLARION/SS/8713/TEL